
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై 22, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 3856 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 27.510టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350 ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టాకు 3300, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 90.846 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పదిలం

- పోతిరెడ్డిపాలెంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లో మంత్రి భరత్, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ప్రతి ఇంటా సంతోషం.. ప్రభుత్వ పథకాల అమలుపై హర్షం
- రాష్ట్రషంలో ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు
- రూ.1.50 కోట్లతో నిర్మించిన రహదారి ప్రారంభోత్సవం
- ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రశాంతమ్మ భేష్
- అసెంబ్లీ సమావేశాల్లో కోవూరు సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారం చూపుతున్నారు
- సమస్యలపై పోరాడే నాయకులు ఉండటం మీ అదృష్టం
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్
- సుపరిపాలన సాధన సీఎం చంద్రబాబు కే సాధ్యం ప్రతి ఇంటా సంతోషం నింపారు
- ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు
- కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి









**కోవూరు, జూలై 22, ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పదిలంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించేందుకు ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు వచ్చిన రాష్ట్ర మంత్రి టిజి భరత్ కి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా పోతిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.. రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పోతిరెడ్డిపాలెం బ్రాంచ్ రోడ్డు, పోతిరెడ్డిపాలెం నుంచి గిరిజన తిప్ప వెళ్లే రోడ్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో కలిసి మంత్రి భరత్ ప్రారంభించారు. అనంతరం పోతిరెడ్డి పాలెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు.

❖ పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, మంత్రి భరత్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరించారు. సుపరిపాలన కరపత్రాలు అందించి ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వారి కళ్లలో సంతోషం చూశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో సంతోషంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేతలు ఆరా తీశారు.

**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ**

కోవూరు నియోజకవర్గ సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పనిచేస్తున్నారని, ఆ విషయాన్నితాము ప్రత్యక్షయంగా చూస్తున్నామన్నారు. ఎప్పుడు ఎక్కడ పలకరించినా.. ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తుంటారన్నారు. ఎమ్మెల్యే పనితీరును ఆయన కొనియాడారు. గత పాలనలో అధ్వానంగా మారిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారన్నారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని, ఇటీవల ప్రశాంతమ్మను అసభ్య పదజాలంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు.

❖ సీఎం చంద్రబాబు ఒక విజన్‌తో పాలన సాగిస్తున్నారని, ఆయన విజన్‌కు నేటి హైదరాబాద్ నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇది చంద్రబాబు నాయుడు బ్రాండ్ అని చెప్పారు. ఇది పనిచేసే ప్రభుత్వమని, ఎంజాయ్ చేసే ప్రభుత్వం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ఉన్న సీఎం మరే రాష్ట్రానికి లేరని, అందుకే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయనే మన సీఎం అన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్ వివరాలపై ఆరా తీస్తామని అన్నారు.

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.**

సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన 20 రోజుల్లోనే లక్ష ఇళ్లను పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో తమను భారీ మెజారిటీలతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో ఇవ్వగలిగిన ఒక గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఏడాది కాలంలోనే ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి మీ వద్దకు పంపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి నేడు ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 వరకు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్థం అయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు తన పాలనానుభవంతో గాడిన పెడుతున్నారన్నారు. 1వ తేదీనే పింఛను, దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, వేట నిషేధ సమయంలో మత్స్యకార సేవ కింద 20 వేల ఆర్థిక సహాయం వంటి అన్ని పథకాలు అమలు చేశారన్నారు.

❖ ఈ సందర్భంగా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, ఇఫ్కో కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమల స్థాపన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలో నైపుణ్యమున్న యువతకు కొదవ లేదని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమలు స్థాపిస్తే వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కోవూరు నాయకులు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.

❖ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ ఆలయ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ నాగరాజు, కోవూరు ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి

- అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు
- ఐసిడిఎస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్
- సుమారు 3 గంటల సమీక్షతో అంగన్వాడీల బలోపేతంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 22, ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి. చిన్నారుల బరువు, ఎత్తును సక్రమంగా నమోదు చేయండి. బలహీనంగా ఉన్న చిన్నారుల జాబితాను తయారు చేసి పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వండి. అంకితభావంతో విధులు నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు అవే వస్తాయని ఐసిడిఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్బోధించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటలకు పైగా కూలంకషంగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఆనంద్, చిన్నారుల బంగారు భవితకు తీసుకోవాల్సిన చర్యలపై ఐసిడిఎస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషణ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సిడిపివోలు, సూపర్‌వైజర్లు ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి చిన్నారిపై వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఎత్తు నమోదు చేయాలన్నారు. ఈసారి సమావేశానికి వచ్చేటప్పుడు సూపర్‌వైజర్లందరూ పిల్లల బరువు, ఎత్తు నమోదుచేస్తూ, ఆరునెలల డేటాతో హాజరుకావాలని ఆదేశించారు. బలహీనంగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడాలని, వైద్యులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మనం చేసే పని పట్ల నిబద్ధత ఉండాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ కార్డు లేని చిన్నారులను గుర్తించి త్వరగా ఇప్పించేందుకు ఎంపీడీవోలను సంప్రదించాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టుల వారీగా రికార్డులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల సేవలను ప్రజలకు సకాలంలో అందించండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 22, ప్రభాతవార్త** : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల ద్వారా అందిస్తున్న పౌర సేవలను నిర్దేశించిన సమయంలోపు ప్రజలకు అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారంనిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. నిర్దేశించిన జాబ్ చార్ట్ విధులను క్రమం తప్పకుండా పాటించాలని, విధులలో అలసత్వం ప్రదర్శించరాదని తెలియజేశారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందించాల్సిన మౌళిక వసతులు ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు విధిగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలను నిర్దేశించిన గడువులోపు శాశ్వతంగా పరిష్కారం అందించి, సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని కమిషనర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించిన ఈకేవైసీ విధానాన్ని అన్ని సచివాలయాలలో పూర్తిచేసి, తల్లికి వందనం పథకం అర్హులను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల పన్నులను విధించేందుకు స్థానిక రెవెన్యూ కార్యదర్శి, అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకొని పన్ను వసూలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఆర్డీవో అనూష, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,రూరల్ తహసీల్దార్‌కృష్ణప్రసాద్, రెవెన్యూఅధికారులు సమద్,శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,వార్డుసచివాలయఅడ్మిన్ కార్యదర్శులు,రెవెన్యూకార్యదర్శులు పాల్గొన్నారు



# ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటును వేగవంతం చేయండి

- ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- సిబ్బంది క్వార్టర్స్‌కు స్థల ఎంపికపైనా చర్చ



**నెల్లూరు రూరల్, జూలై 22, ప్రభాతార్త** నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పీడ్ పెంచారు. ఇప్పటికే పలు దఫాలు ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ని కలిసిన ఎంపీ వేమిరెడ్డి మరోమారు మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. హాస్పిటల్ ఏర్పాటులో భాగంగా సిబ్బంది క్వార్టర్స్‌కు సంబంధించి స్థల పరిశీలన, ఎంపిక కూడా పూర్తయిందని ఆయనకు వివరించారు. వీలైనంత త్వరగా హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే ఈఎస్ఐ బృందం హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని కూడా పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు. హాస్పిటల్ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. త్వరితగతిన నిర్ణయం తీసుకుని హాస్పిటల్ ఏర్పాటుకు సహకరించాలని అశోక్‌కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి టీజీ భరత్‌ను కలిసిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త -వైద్యం** కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్‌ను నెల్లూరు నగరంలోని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నివాసంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## మంత్రి టిజిభరత్‌ని కలిసిన చైర్‌పర్సన్ మురళీ దంపతులు



**బుచ్చి జులై 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,మురళీ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తో కలిసి రాష్ట్ర పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రొసెసింగ్ మంత్రి టిజి భరత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి పరిచయం చేసుకున్నారు.

# గతంలో పనిచేసిన సైదాపురం ఎంపీడీవో శివకుమార్ సస్పెండ్

క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్,జులై 22, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా కోట మండలం ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ప్రస్తుతం పని చేస్తున్న శివకుమార్‌ను నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ మంగళవారం సస్పెండ్ చేశారు. గతంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురం మండలం ఎంపీడీవో ఎఫ్ఎసిగా పనిచేస్తున్న సమయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవినీతి, ఎంపీడీవో కార్యాలయంలో భారీగా అవినీతికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణపై విచారణ చేసిన ఉన్నతాధికారులు అప్పటి సైదాపురం ఎంపీడీవో ఇంచార్జ్ ఎఫ్ఎసి శివకుమార్ అవినీతికి పాల్పడినట్లు రుజువు కావడంతో కలెక్టర్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు.

## జడ్పీలో నేడు డిఆర్సి సమావేశం

**నెల్లూరు కలెక్టరేట్, జులై 22, ప్రభాతవార్త** బుధవారం ఉదయం 10.30 గంటలకు నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం డి ఆర్ సి సమావేశం జరునుంది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి మహమ్మద్ ఫరూక్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదా య శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు.

## సమస్యలు తెలియపరచని సర్వసభ్య సమావేశం



**తోటపల్లిగూడూరు, జులై 22, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన జరిగింది. మండలంలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా ప్రతినిధులు గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు మామూలుగా ఈ సమావేశం నిర్వహిస్తూ ఉంటారు. అయితే ఈ రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల ప్రతినిధులు ఒక్కరు కూడా వారి గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారులు దృష్టికి తేకపోవడం చాలా విచారకరం అయితే ఈ సమావేశంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మండలంలోని అధికారులను ఒక్కొక్కరుగా పిలిచి వారి శాఖలలోని విధి విధానాలను తెలియజేయాలని కోరారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ అధికారి శిరీష రాణి మాట్లాడుతూ వ్యవసాయంలో ఎలాంటి సూచనలు, సలహాలు కావాలన్నా తమ వద్దకు వచ్చి అడిగి తెలుసుకుని వ్యవసాయం కొనసాగించాలని ఆమె కోరారు. హౌసింగ్ ఏఈ ఎస్.రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు పక్కా గృహాల నిర్మాణం సజావుగా సాగుతుందని, కొన్ని ప్రాంతాలలో బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అవి కూబా నివేదికలు పంపించామని త్వరలో ఆ బిల్లులు కూడా వస్తాయని ఆయన తెలిపారు. అలాగే మండలంలోని కొన్ని ప్రాంతాల్లో పక్కా గృహాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు మధ్యలో ఆపేసి వెళ్లిపోయారని వాళ్లు కూడా పిలిపించి ఆ ఇళ్లను కూడా పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. స్థానిక ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు అన్న ఎస్సీ ఎస్టీ గిరిజన కటుంబాల పేద పిల్లలను అలాగే పేద కుటుంబాలను దత్త తీసుకుని వారికి అండగా నిలిచేందుకు కృషి చేసి పేదవారిని ఆదుకోవాలని ఆయన కోరారు. తోటపల్లిగూడూరు కరెంటు ఏఈ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ పేరుతో సోలార్ తీసుకొచ్చిందని , అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు చెప్పి ఈ సోలార్ గురించి వివరించి అందరూ సోలార్ పెట్టుకునే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే సోలార్ వినియోగం గురించి ప్రజా ప్రతినిధులు గ్రామాలలోని ప్రజలను తమ వద్దకు పంపిస్తే సోలార్ వినియోగం వల్ల ఉపయోగాలను వారికి వివరిస్తామని ఎలక్ట్రికల్ ఏఈ ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మార్వో పద్మావతి, ఫిషరీస్ పంచాయతీ రాజ్ ఏఈ రమేష్, కోవెలపాలెం సర్పంచ్ గంగపట్నం రమణయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు మండలంలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పనితీరు మరింత మెరుగుపరచుకోవాలి



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ప్రస్తుతం కాలనీల్లో గృహ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్దిదారులకు మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ లబ్దిదారుల్లో ప్రభుత్వం ఇచ్చే నిధులు పెంచిన నేపథ్యంలో ఆ వర్గానికి సంబంధించిన లబ్దిదారులకు వీటిపై అవగాహనకల్పించి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఇంంజీనరింగ్ అసిస్టెంట్ వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి రోజూ పర్యటించి నిర్మాణాలు వేగవంతంతో పాటు సకాలంలో పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లురెడమాట్లాడుతూ ఇటీవల కాలంలో గృహ నిర్మాణాలు చేసుకునే బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రభుత్వం ద్వారా అదనపు డబ్బు వారి ఖాతాలో పడినా నిర్మాణాలు మాత్రం వేగవంతం కాలేకున్నాయన్నారు. నిధులు పడిన లబ్దిదారులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెళ్లి స్వయంగా మాట్లాడితే నిర్మాణాలు వేగవంతం అయ్యే అవకాశం ఉందన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మరణ ధృవీకరణ పత్రం ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబం



**బుచ్చి జులై 22 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంకి మండలం పెనుబల్లికి చెందిన ఇండ్ల లక్ష్మమ్మ భర్త ఇండ్ల ఏడుకొండలకి మేనెల 23 వ తేది రేబాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగి మార్గమధ్యలోనే మృతి చెందాడు. తన భర్త మరణ ధృవీకరణ పత్రం కొరకు పెనుబల్లి పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి మరణ ధృవీకరణ పత్రం కొరకు అప్లై చేయడం జరిగింది. కాని తన భర్త మృతి చెంది 21 రోజులు గడిచినందున అప్లికేషన్ ఆన్‌లైన్‌లో డిఎంఅడ్‌హెచ్ఒ కార్యాలయం నెల్లూరు పార్వాడ్ చేయడం జరిగింది. మరణ ధృవీకరణ పత్రం జారీ చేయడం ఆలస్యం అయినందున ఆమె జులై 21 వ తేది జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందించారు. పిజిఆర్ఎస్ నందు సమర్పించిన అర్జీ పరిష్కారంలో భాగంగా ఎంపిడిఒ నారాయణరెడ్డి మంగళవారం పెనుబల్లి పంచాయితీ కార్యదర్శి ఈశ్వరమ్మ ద్వారా మరణ ధృవీకరణ పత్రం జారి చేయించడం జరిగింది. సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కరించి తన భర్త మరణ ధృవీకరణ పత్రం జారీ చేయించినందుకు ఇండ్ల లక్ష్మమ్మ జిల్లా కలెక్టర్‌కి, జిల్లా పంచాయితీ అధికారి నెల్లూరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మెదడు వ్యాధిపట్ల అవగాహన



**వింజమూరు, జులై 22, ప్రభాతవార్త :** మెదడు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ మాలశిలామణి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మెదడు జబ్బుల అవగాహన సదస్సును స్థానిక వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మెదడు జబ్బులు సాధారణంగా చిన్న పెద్ద స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా ఏ వయసు వారికైనా రావచ్చున్నారు. వంశ పారంపర్యం రక్త సంబంధీకులను వెళ్లి చేసుకోవడం కష్టకాన్పులు పుట్టుకతో పిల్లలు ఏడవకపోవడం కొన్ని రకాల అనారోగ్య కారణాలతో మెదడు వాపు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మతిమరుపు జ్ఞాపకశక్తిని కోల్పోవడం ఇలాంటి లక్షణాలు రోగికి కనిపిస్తాయని అన్నారు. అంతే కాకుండా ఆల్కాహాలు స్మోకింగ్, బీపీ, షుగర్ వలన కూడా రక్తం గడ్డకట్టి పక్షవాతం వచ్చి చూపును కోల్పోయే అవకాశం ఉన్నాయన్నారు. మెదడు జబ్బు నివారణకు నేడు వైద్య పరంగా అనేక రకాల చికిత్సలు ఉన్నాయని ముందుగా వ్యాధి లక్షణాలు ఉన్నవారు సరైన పద్దతిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ సిబ్బంది మల్లిఖార్జున, కీర్తన, శాలిని, దీన, తిరుమలేశు శాంతి, సుజిత్ తదితరులు ఉన్నారు.

## వేమూరి చొరువతో పంచాయతీ పైపులైన్ మరమ్మత్తులు



**వింజమూరు, జులై 22, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చంద్రపడియ గ్రామంలో తాగునీటి పైపులైన్ మరమ్మత్తులకు గురై వృధాగా నీరు పోతుంది. నీరు కలుషితం అవడం చూసిన గ్రామస్తులు పైపులైన్ మరమ్మత్తులు చేయించాలని స్థానిక సాగునీటి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన దొరస్వామి నాయుడు తన సొంత నిధులను వెచ్చించి జెసీబీతో మరమ్మత్తులు గురైన పైపులైన్ గుర్తించి మరమ్మత్తులు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో గ్రామస్తులు వేమూరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమూరి పెద్ద మస్తానయ్య, మక్కిన తిరుపతయ్య, కొంపల్లి వెంకట నారాయణ, ఏనుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగ వడ్డే శ్రీనాద్‌రెడ్డి



**జలదంకి, జులై22, ప్రభాతవార్తః** భారతీయ జనతాపార్టి నెల్లూరు జిల్లా కార్యదర్శిగ వడ్డే శ్రీనాద్‌రెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగ జలదంకి మండల పార్టి అధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి సంతోషంవ్యక్తం చేశాడు. శ్రీనాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపాడు. సామాన్య కార్యకర్తగ పార్టీకి కంకణ బద్దుడై పనిచేసిన విద్యావంతుడైన శ్రీనాద్‌రెడ్డి జిల్లా పదవి వరించడం మంచిపరిణామంగ కొనియాడారు. సేవాభావం కలిగి ఎందరో పేద విద్యార్ధులకు చేయూత నిచ్చిన వడ్డే భవిషత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. శ్రీనాద్‌రెడ్డి గతంలో మండల బిజెవైఎం అధ్యక్షుడిగ, ఉదయగిరి నియోజకవర్గ బిజెవైఎం సోషల్‌మీడియ కన్వీనర్‌గ, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యునిగ, రాష్ట్ర సోషల్‌మీడియా కోకన్వీనర్‌గ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగ భాద్యతలను సమర్ధవంతంగ నిర్వహించాడు. ఈక్రమంలో ఆయనజిల్లా కార్యదర్శిగ నియమిం పబడడం ఎంతో హర్షనియ మన్నారు. పార్టీలో విశ్వసనీయత కృషికి గుర్తింపుగ ఆయనకు నూతన పదవి లభించిందని పలువురు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈసందర్భంగపార్టీ కార్యకర్తలు, శ్రేయోభి లాషులనుంచి శ్రీనాద్‌రెడ్డికి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి .

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు



**రాపూరు, జులై22ప్రభాతవార్త :** వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ హెచ్చ రించారు. మంగళవారం ఆయన రాపూరులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందంర్బంగా వాహానాలకు సంబందించిన రికార్డులు పరిశీలించారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలపై అన్‌లైన్ కేసులు నమొదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట రాజేష్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు తప్పని సరిగా డ్రైవింగ్ లెసెన్స్‌తో పాటు, వాహనానికి సంబందించిన ఆర్.సీ, సీబుక్, ఇన్సూరెన్స్, పోల్యూషన్ పత్రాలు కలిగి వుండాలని కోరారు. లేని పక్షంలో కేసులు నమొదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈయన వెంట పలువురు పోలీసు సిబ్బంది వున్నారు.

## కేంద్ర కారాగారానికి బిరదవోలు తరలింపు

**నెల్లూరు క్రైమ్, జూలై 22, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం వరదాపురం రుస్తుం మైనింగ్ లో క్వార్జ్ అక్రమ తవ్వకాలు జరిపిన కేసులో ఏ12 గా బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పొదలకూరు పోలీసులు న్యాయస్థానంలో ముందు హాజరు పరచగా, న్యాయమూర్తి 14 రోజుల పాటు జ్యూడిషల్ రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయనను జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు. అయితే అంత క్రితం దర్యాప్తులో శ్రీకాంత్ రెడ్డి పోలీసులకు కీలక సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎవరెవరు అక్రమ మైనింగ్‌కి పాల్పడింది వెల్లడించినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరో మాజీ మంత్రిని కూడా త్వరలో పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉందనే వార్తలు జిల్లాలో గుప్ప మంటున్నాయి.

## ఏడాది కూటమి పాలనలో రాష్ట ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమం



**తెగచర్ల(రాపూరు), జూలై22పభాతవార్త :** ఏడాది కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్టంలోని ప్రజలకు అందించినట్లు రాపూరు మండల తెలుగు దేశం పార్టీ యువనాయకుడు స్వర్గీయ రాపూరు మాజీ యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కుమారుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. మంగళవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో మండలంలోని తెగచర్ల పంచాయితీలోని తెగచర్ల, గరిమనపెంట గ్రామాలు, గోనుపల్లి పంచాయితీలోని రామకూరు గ్రామంలో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అశోక్ రెడ్డి ఆయా గ్రామాలలో పర్యటించి ప్రతి ఇళ్ళు తిరిగి ఒక్కొక్కరిని అప్యాయంగా పలకరిస్తూ ఏడాడి కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్టంలో ప్రజల సంక్షేమం కోరకు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపలో ప్రతి ఒక్కరికి వివరించి సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమ కరపత్రాలను అందజేసి వారికి అందిన సంక్షేమ పధకాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఫించన్ల పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలీండర్లు, తల్లికి వందనం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఆగష్టు 15వ తేది నుండి రాష్టంలోని మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వర్యంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సారధ్యంలో రానున్న రోజులలో రాపూరు మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అకలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, మందాటి చంద్రమోహన్, గ్రామ నాయకులు అక్కి రెడ్డి, మర్రిపాటి వెంకటేశ్వర్ల నాయుడు, పుల్లయ్య, నాగా గోవర్ధన్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు నాయుడు, లింగా రెడ్డి, నవీన్ రెడ్డి, పలువరు బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 3 నిర్మాణానికి కమిటీ టీటీడీ బోర్డు సమావేశంలో నిర్ణయం

### శ్రీవారి ఆలయాల నిర్మాణ వ్యయంరూ.10 నుండి 20 లక్షలకు పెంపు
### టీటీడీలో 142 కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి సిఫారస్సు
### టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు



**కోవూరు, జూలై 22, ప్రభాతవార్త :** అధ్యక్షతన తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన ఈ సమావేశంలో బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేందుకు రూ.4.35 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. ఈ సందర్బంగా ఈవో శ్రీ జె.శ్యామలరావుతో కలిసి మీడియా సమావేశంలో ఆయన టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 3 నిర్మించేందుకు సాధ్య సాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలన్నారు. తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ మరియు డీపీఆర్ రూపొందించాలని నిర్ణయించారు.

## అభివృద్ధికి చిరునామాగా చంద్రబాబు పాలన



**తూమాయి(రాపూరు), జూలై22ప్రభాతవార్త :** రాష్టంలో అభివృద్ధికి చిరునామాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మారిందని రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్‌చార్జ్ నువ్వుల శివరామకృష్ణ, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడులు తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని ఆదూరుపల్లి, తూమయి గ్రామాలలో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారుమ ఆట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 80 శాతం హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 13,347 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ఈ సందర్బంగా నాయకులు ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదూరుపల్లి సర్పంచ్ కోమ్మి జంగం నాయుడు, తూమాయి మాజీ సర్పంచ్ జూయపల్లి ప్రకాష్ రావు, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పచ్చా నరేష్, అందెన మాధవ రెడ్డి, అంకయ్య, పవన్, వెంకటరత్నం, ఏపూరు క్రిష్ణా రెడ్డి, వెంకయ్య, బక్కా శంకర్, పెంచలయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాపూరు మద్యం దుకాణంలో మద్యం,నగదు చోరి



**రాపూరు, జూలై22ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ఒక మద్యం దుకణంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మద్యం, నగదు చోరి చేశారు. దుకాణం షెట్టర్ తాళాలు పగులకొట్టి లోపలికెళ్లిన దుండగలు దుకాణంలోని రూ. 8 వేల నగదు, మ్యాన్సన్ హౌస్ 4 కేసుల 17 బాటిళ్ల ఎత్తుకెళ్లినట్లు సంబందింత దుకాణం యజమాని పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్, రాపూరు సిఐ సత్యనారాయణ, రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్‌లు పరిశీలించి, సీసీ టీవి పుటేజిలు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమెదు చేసినట్లు తెలిసింది.

## బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య



**చేజర్ల జులై 22 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యాక్షులుగా చేజర్ల మండలానికి చెందిన బత్తల కృష్ణయ్య మంగళవారం రెండోసారి ఎంపికైయ్యారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా అద్యక్షులు సిపాదర్‌రెడ్డి .వంశీదర్‌రెడ్డి తనకు రెండో సారిగా బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎంపిక చేయడం పట్ల దానికి బత్తల కృష్ణయ్య ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లాలో నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎంపిక కావడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## చిత్తలూరులో పొలంబడి



**చేజర్ల జులై 22 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని చిత్తలూరు, యనమదల గ్రామంలో మంగళవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయాధికారి హిమ బిందు ఆద్వర్యంలో పంటలను పరిశీలించి అందుకు సంబందించిన నివారణ చర్యలను చేపట్టాల్సిన చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ఆరుగాలంలో వరిపైరు వేసినటువంటి రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారుల సిఫారస్ మేరకు మందులు పిచికారి చేయాలని తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాం పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గోన్నారు.

## వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా లక్ష్మీ మాధవి బాధ్యతలు



**ఉదయగిరి, జులై 22, ప్రభాతవార్త :** వ్యవసాయశాఖ సహాయ వ్యవసాయ సంచాలకులుగా జి.లక్ష్మీ మాధవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె నెల్లూరు జిల్లా వనరుల కేంద్రంలో సహాయక వ్యవసాయ సంచాలకులుగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆమెను సీతారాంపురం దుత్తలూరు మర్రిపాడు వరికుంటపాడు, మండలాల వ్యవసాయాధికారులు చెన్నారెడ్డి, సునీల్, కవిత, మదన్ కార్యాలయ సిబ్బంది కలిసి ఆమెను అభినందించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వ హించారు.

## చర్చిని సందర్శించిన జనసేన నాయకులు



**సీతారామపురం జులై 22 ప్రభాతవార్త :** చిన్ననాగంపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న మరియాపురం గ్రామంలో ఇటీవల నిర్మించిన నూతన చర్చిని మంగళవారం జనసేన నాయకుడు బోగినేని కాశీరత్తయ్య సందర్శించి 5 వేల రూపాయాలు ఆర్ధిక సహాయాన్ని చర్చి నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాసేవ కోసం నావంతు రాష్ట్ర కమీటి మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు బోగినేని కాశీరావు ఆదేశాల ప్రకారం సీతారామపురం మండలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మరియాపురం చర్చిని సందర్శించామని అన్నారు. భవిష్యత్తులో మరియాపురం చర్చికు సంబందించి ఎటువంటి అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తోట నవీన్, కొత్త జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో వ్యవసాయ శ్రామిక శక్తి తగ్గుదల వాస్తవమేనా?



**నెల్లూరు రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** వ్యవసాయ శ్రామిక శక్తి వాటా 1991లో 60శాతం నుండి 2023 నాటికి కేవలం 39శాతానికి పడిపోయిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. మంగళవారం లోక్ సభలో ఆయన పలు అంశాలపై వివరాలు కోరారు. అమెరికా(95 శాతం), బ్రెజిల్ (75 శాతం), చైనా(60 శాతం) వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ 45 మాత్రమే ఉండటానికి కారణాలు తెలియజేయాలన్నారు. అలాగే చిన్న, సన్నకారు రైతులకు యాంత్రీకరణను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని వ్యవసాయ యంత్రాలు, వాటి భాగాలపై 5 శాతం లేదా 0 శాతం జీఎస్‌టీతో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందించేందుకు ఉపయోగ పడుతుందనేది నిజమేనా అని, అయితే యాంత్రీకరణను ప్రోత్సహించడానికి, శ్రామిక శక్తిని పెంచడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ ఆయా రాష్ట్రాల భౌగోళిక, సామాజికఆర్థిక పరిస్థితులు, పండించిన పంటలు, నీటిపారుదల సౌకర్యాలు వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ 2020 - 21 అంచనాల ప్రకారం, దేశంలోని వివిధ పంటలు, వాటి వ్యవసాయ కార్యకలాపాలలో వ్యవసాయ యాంత్రీకరణ స్థాయి మారుతూ ఉంటుందని చెప్పారు. మొత్తం మీద, పంటల వారీగా సగటు యాంత్రీకరణ స్థాయిలను పరిశీలిస్తే.. విత్తన పడకల తయారీకి 70 శాతం, విత్తడం/నాటడం/మార్పిడి కోసం 40 శాతం, కలుపు తీయడం అంతర్‌సంస్కృతికి 33శాతం, కోత, మార్పిడి కోసం 34 శాతం యాంత్రీకరణ ఉందన్నారు. ఫలితంగా మొత్తం సగటు యాంత్రీకరణ స్థాయి 45 శాతంగా ఉందని వివరించారు. ప్రపంచ దేశాల్లో శ్రామిక శక్తి అనేది ప్రాథమిక రంగం(వ్యవసాయం) నుంచి ద్వితీయ మరియు తృతీయ రంగాలకు మారడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ అని, మన దేశానికి కూడా ఇది వర్తిస్తుందన్నారు. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్, కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నిర్వహించిన పీరియాడ్రిక్ లేబర్ ఫోర్స్ సర్వేప్రకారం, వ్యవసాయం అనుబంధ రంగాలలో కార్మికుల శాతం 2020 - 21లో 46.5 శాతం, 2021 - 22లో 45.5 శాతం, 2022-23లో 45.8 శాతంగా ఉందన్నారు. చేతి పనిముట్లు, పశువుల బండ్లు, వంటివాటికి జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉందని, అయితే నేల తయారీ మరియు పంట కోత యంత్రాలపై 12 శాతం పన్ను, వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, క్రమబద్ధీకరించడం కోసం వినియోగించే యంత్రాలపై 18 శాతం పన్ను విధించబడుతుందని చెప్పారు. వ్యవసాయం అనేది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని, కేంద్ర ప్రభుత్వం విధాన చర్యలు, బడ్జెట్ కేటాయింపులు, వివిధ పథకాలు/కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు మద్దతు ఇస్తుందని మంత్రి వివరించారు. వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పాదకతను పెంచడానికి, గ్రామీణ వ్యవసాయాన్ని, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి స్టార్టప్‌ల ఏర్పాటుకు మద్దతు ఇస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణపై ఉపమిషన్ కింద చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణను పెంచడం, అధిక ధరల నుంచి రక్షణకు కస్టమ్ హైరింగ్ సెంటర్లు అమలు చేస్తున్నామన్నారు. ఎస్ఎంఎఎం కింద, వ్యవసాయ యంత్రాలను రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వ్యవసాయ యంత్రాల కొనుగోలు కోసం రైతుల వర్గాన్ని బట్టి ధరలో 40 శాతం - 50 శాతం ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. రైతులకు అద్దె ప్రాతిపదికన యంత్రాలు, పరికరాలను అందుబాటులో ఉంచే ఉద్దేశ్యంతో సిహెచ్‌సిలఏర్పాటుకు, ప్రాజెక్ట్ ఖర్చులో రూ.2.50 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ప్రాజెక్ట్ ఖర్చులో 40శాతం వ్యవసాయ యంత్ర బ్యాంకులస్థాపనలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈశాన్య రాష్ట్రాలలో ఎఫ్ఎంబిలను స్థాపించడానికి ఆర్థిక సహాయం ప్రాజెక్టు వ్యయంలో 95 శాతం ఉందన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపిన యువజన విభాగం నేతలు



**నెల్లూరు రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా యువజన విభాగం నేతలు యనమల చంద్రారెడ్డి, పర్వతరెడ్డి లోకేష్ రెడ్డి వారి యువతచంద్రశేఖర్ రెడ్డిని సత్కరించి, అభినందనలు తెలియజేశారు. చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, పవన్, భవదీశ్, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో బైకులు అడ్డు తగలడంతో వ్యక్తి మృతి

**అల్లూరు (నెల్లూరు), జూలై 22, ప్రభాతవార్త :** అల్లూరులోని గోడౌన్స్ లు వద్ద బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వివరాలు మేరకు అల్లూరు మండల పరిధిలోని పురిణి పంచాయితీ మందిర ప్రాంతంలోని హరిజనవాడకు చెందిన పొంగులూరి శ్రీహరి 28 మృతి చెందాడు మృతుడు శ్రీహరి అల్లూరు వైపు బైక్ మీద వస్తుండగా గోడౌన్స్ లోపల నుండి రోడ్డుపైకి వచ్చిన బైకును రాసుకుంటూ ఎదురుగా వస్తున్న మరో బైక్ కు మృతుడు చొక్కా తగులుకొని రోడ్డు మీద పడటంతో తలకు బలమైన దెబ్బ తగిలి రక్తపు మడుగులో అక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డ్రగ్స్‌తో భవిత నాశనం చేసుకోవద్దు



**నెల్లూరు క్రైమ్, జూలై 22, ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వలన అందమైన భవిత నాశనం చేసుకోవద్దని వేదయపాలెం సిఐ కె. శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్‌ను అరికట్టడంతో పాటు వాటి వినియోగం వలన కలిగే నష్టాల పట్ల విద్యార్థు లకు అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు స్థానిక వనం తోపు సెంటర్ లోని మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో వేదయపాలెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా, విద్యకు దగ్గరగా ఉండాలని హితవు పలికారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, అమ్మేందుకు ప్రయత్నిస్తున్నా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిర్మూలన కోరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 65 ఏళ్ల వారికి ముందుగా రేషన్ సరుకులు అందించాలి



**కొడవలూరు, జూలై 22 ప్రభాతవార్త :** మండలంలో రేషన్ కార్డు పొందిన వికలాంగులకు, 65 ఏళ్లు నిండిన వారికి 26వ తేదీ నుండి నెల చివరి తేదీ వరకు రేషన్ సరుకులు ముందుగా అందించాలని తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల డీలర్లతో అవగాహన సమావేశం ఏర్పాటుచేసి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఆదేశాలు జారీ చేశారు. మండలంలో వికలాంగులకు, వృద్ధులకు రేషన్ సరుకులు ముందుగా పంపిణీ చేయాలని ఆదేశించారు. కొంతమంది డీలర్లు రేషన్ కార్డ్ దారుల వద్ద వేలిముద్ర చేయించుకుని బియ్యం ఇవ్వలేదని సర్పంచులు సర్వ సభ సమావేశంలో తెలపడం జరిగింది. అలాంటి ఆరోపణలు మరోసారి రాకుండా ప్రభుత్వం నుండి వచ్చే సరులను సకాలంలో ప్రజలకు అందు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి డీలర్ వేలిముద్ర కార్డుదారుల వద్ద తీసుకున్న వెంటనే సరుకులు ఇవ్వాలి లేదంటే పై అధికారులకు నివేదిక పంపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, ఆర్ ఐ హైమావతి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ బాబు, డీలర్లు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేను పారదర్శకంగా నిర్వహించాలి




**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా సహాయ మలేరియా అధికారి నాగార్జునరావు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనిరాళ్లమిట్ట ప్రాంతంలో జరుగుతున్నే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై గ్రామస్తులకు మరింత అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సర్వేను పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ( ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలోసబ్ యూనిట్ అధికారి నాగరాజు, ఆశాలు ఉన్నారు.

## పీ-4 లబ్దిదారులను గుర్తించడంలో అలసత్వం వద్దు



**కోవూరు 22 జూలై ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం పీ-4 గ్రామ సభలు జరుగుతున్నాయని, ఇందులో పీ-4కు అర్హతగా లబ్దిదారులను గుర్తించి జాబితాను తయారు చేయడం జరిగిందని , ఈ జాబితాను నిశితంగా పరిశీలించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు తెలిపారు. కోవూరులోని తాలూకా కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ-4కు సంబంధించి అర్హత ఉన్న లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పీ-4కు సంబంధించి దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పీజీఆర్ఎస్‌లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చూపకుండా సకాలంలో వాటిని పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీ పరిష్కారం అయిన తర్వాత సంబంధిత ఫిర్యాదుదారుని ఫీడ్‌బ్యాక్ తీసుకుని తప్పనిసరిగా ఫిర్యాదుదారుని వేలిముద్రను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై దృష్టి సారించాలి



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త -వైద్యం :** టౌన్-1 ఎలక్ట్రిసిటి రెవెన్యూ కార్యాలయంలో నెల్లూరు టౌన్ డివిజన్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సమావేశానికి ఎగిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.విజయన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సానుకూల ప్రజా అవగాహన కార్యక్రమం క్రింద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌ను ప్రస్తావిస్తూ విద్యుత్ సరఫరా నిరవధికంగా ఉందా..?, ఓల్టేజ్ సమస్యలు ఎదురవుతున్నాయా..?, సిబ్బంది అందుబాటులో ఉన్నారా..? తగిన స్పందన లభిస్తుందా..? ఈ అంశాలలో లోపాలుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వినియోగారులకు తక్షణమే సమర్ధవంతమైన, సకాలంలో సేవలు అందించాలన్న దానిపై ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ, త్రివర్ణ పతాకం మన దేశ ధైర్యం, శాంతి, శ్రేయస్సును ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రజలుగా మనకు ఇది గౌరవించాల్సిన విధిగా ఉండాలని, చట్టాన్ని గౌరవిస్తూ జెండాను సముచితంగా ఆదరించాలని కోరారు. స్మార్ట్ మీటర్ల వ్యవహారంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగిస్తూ వీటి బిగింపు వల్ల వినియోగదారులకు ఎటువంటి అదనపు భారం లేదని స్పష్టం చేశారు. మీటర్లు బిగించే సమయంలోవినియోగదారులు ఖరీదు లేదా అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని తెలిపారు. విద్యుత్ సరఫరాలో విఘాతం లేకుండా, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో అన్ని విభాగాల సిబ్బంది చురుకుగా వ్యవహారించాలని ఆదేశించారు. కరెంటు పోయిందని, వినియోగదారుల నుంచి తరచుగా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ లైన్లో లోపాలుంటే ముందస్తుగానే గుర్తించాలన్నారు. ప్రతి ఫీడర్ ఎన్ని సార్లు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందో తన వద్ద గణాంకాలు ఉన్నాయన్నారు. సెక్షన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫోన్లకు వచ్చే ఫిర్యాదులను నమోదు చేసి త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ఫీడర్ ట్రిప్పింగ్స్‌పై సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంస్థ పరిధిలో పీఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను వినియోగదారులకు సమగ్రంగా వివరించి సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. సంస్థలో సబ్ స్టేషన్లు, లైన్ల నిర్వహణా పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కోరారు. లైన్ లాసెస్‌ను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న వర్క్ ఆర్డర్స్‌ను వెంటనే క్లోజ్ చేయాలని, వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ ఉన్న విద్యుత్ బకాయిలను వసూళ్లు చేయడం ద్వారా సంస్థ మనుగడకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, 91333331912 నెంబరుతో వాట్సప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ బొబ్బిలి సురేఖ, ఆశాలత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ పాల్గొన్నారు.

## నాల్గవ క్లస్టర్‌లో పూర్తిచేసుకున్న సుపరిపాలనలో తొలడుగు



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్‌టుడోర్ కార్యక్రమం కావలి పట్టణంలోని నాల్గవ క్లస్టర్‌లో కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో దిగ్విజయంగ పూర్తిచేసు కున్న సందర్బంగ మంగళవారం కవలి టిడిపి కార్యాల యంలో అబినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్బంగకేక్‌ను కట్‌చేసి క్లస్టర్ ఇన్‌చార్జ్ కండ్లగుంట మధు బాబునాయుడు, క్లస్టర్ కోఇన్‌చార్జ్ షేక్ హాజరత్, వార్డు, బూతు ఇన్‌చార్జ్‌లను ఎంఎల్‌ఎ దగ్గుమాటి అభినందించారు. ఈకార్యక్రమానికి ఎంఎల్ఎదగ్గుమాటి ముఖ్యఅతిదిగ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తన సూచనలతో అప్పజెప్పిన కార్యక్రమాన్ని భాద్యతగ నిర్వర్తించిన ఇన్‌చార్జ్‌ల కు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ప్రతి క్లస్టర్‌లోకూడ శరవేగంగ సుపరి పాలనలో తొలిఅడుగు డోర్‌టుడోర్ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్‌లు నాయకులు చేస్తున్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నాకూడచెప్పిన మాట ప్రకారం టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు డోర్‌టుడోర్ కార్యక్రమానికిఏఇంటికి వెళ్ళినా కూడ ప్రజలు ఎంతో ఆదరిస్తు సంతోషం వ్యక్తంచేస్తు న్నారన్నారు. వైసిపి అరాచక పాలననుంచి బయటపడి ప్రజలు ఈరోజు శ్రీరాముని పాలనలో ఆనందంగ వున్నారన్నారు. త్వరలోమరిన్ని చెప్పని పదకాలను కూడా చేయబోతున్నారని వివరించారు. కావలి నియోజకవర్గంలో నిరంతరం ప్రజలతోనే వుంటు వారికి ఏసమస్య వచ్చిన తక్షణమే పరిష్కరిస్తు న్నామ న్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలోనే కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, తారురోడ్లు, డ్రైనేజిలు, కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మరికొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అదికూడ త్వరలోనే ప్రారం బిస్తామని తెలియజేశారు. ఆగష్ట్ నెలలో మహిళలకు ఉచిత బష్ సౌకర్యాన్ని కూడ ప్రభుత్వం కల్పించబోతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొట్టి దోచుకుంటే కూటమి ప్రభుత్వం సంపదను సృష్టించుకుంటు సంక్షేమ పదకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధనకార్యదర్శి జ్యోతి బాబూరావు, కావలి వారుల ఇన్‌చార్జ్‌లు ఏగూరి చంద్రశేఖర్, గంగినేని వెంకటేశ్వర్లు, శానం హరి, కుందుర్తి కిరణ్‌కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనుబోలుపాడులో గ్రామ సభ



**దగదర్తి, జులై 22, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన మనుబోలుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలనుసారం రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు సంబంధించిన ఇళ్ల స్థలాలు పొలాలు సంబంధించిన వన్ బి, అడంగల్ గురించి రెవెన్యూ సంబంధించిన సమస్యలపై అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో ఈనెల 8వ తేదినుండి 22వ తేదీ వరకు జరిగిన అంకమ్మతల్లి తిరునాళ్ళ కార్యక్రమంలో భాగంగ మంగళవారంఅంకమ్మతల్లి గ్రామ పొంగళ్ళ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయనకు రుద్రకోట గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికా రు. గ్రామస్తులు ఆహ్వానం మేరకు పలువురు ఇళ్ళకు వెళ్ళి మాటామంతి కలిపి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగ దగ్గుమాటి మాట్లాడారు. దాదాపు 17 సంవత్సరాలక్రితంఅంకమ్మతల్లి తిరునాళ్ళు జరిగాయని ఆతల్లి ఆశీస్సులతో మరల ఇపుడు జరుపుకోవడం సంతోషంగ వుంద న్నారు. అంకమ్మతల్లి తిరునాళ్ళను ప్రతి సంవత్సరం పండుగ వాతావరణంలో ప్రశాంతంగ జరుపు కుంటు, అమ్మ ఆశీస్సులు పొందుతు సుఖ సంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీలర్లు జావాబుదారీతనంతో ప్రజలకు సరుకులు అందించండి

**- నెల్లూరు నగర డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్**



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 22, ప్రభాతవార్త :** ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న డీలర్లంతా సక్రమమైన మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు సకాలంలో సరుకులు అందించాలని నెల్లూరు అర్బన్ డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ అన్నారు. నెల్లూరులోని ఎమ్మార్వో కార్యాలయంలో అర్బన్‌లో ఉన్న రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు జవాడుదారీతనంగా నడుచుకోవాలన్నారు. సరుకుల పంపిణీని సక్రమంగా చేపట్టి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా చూసుకోవాలన్నారు. ప్రజా పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు తమ తమ పరిధిలోని కార్డుదారులందరికి రేషన్ ఇతర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అలాగే 26వ తేదీ నుండి 30వ తేదీ లోపు 65 ఏళ్లు పైబడిన వృద్దులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం 65 ఏళ్లు పైబడిన వృద్దులకు వికలాంగులకు ఏ కొద్ది మందికో రేషన్ సరుకులు పంపిణీ చేసి డీలర్లు చేతులు దులుపుకుంటున్నారని ఇది సక్రమమైన పద్ధతి కాదన్నారు. ఇక నుంచి వృద్దులు, వికలాంగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటలక్ష్మీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరమ్మ, అర్బన్ పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

## బ్లెస్సడు హోమం విద్యార్దులకు చికిన్ బిర్యాని,పండ్లు పంపిణి



**కావలి, రూరల్, జులై 22, ప్రభాతవార్త:** మీకోసం స్వఛ్చందసేవ సంస్థ వ్యవస్థాపక అద్యక్షుడు దిలిప్‌కుమార్ రాయపాటి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బ్లస్సడ్ హోమ్ విద్యార్దులకు ప్రముఖ పారిశ్రామికవేత్త కండే వెంకటేశ్వర్లు బావమరిది శనికల జస్వంత్ చతుర్ద వర్దంతి సందర్బంగ మంగళవారం చికిన్ బిర్యాని, పండ్లు పంపిణి చేశారు. ఈసందర్బంగ దిలిప్‌కుమార్ రామపాటి మాట్లాడారు సంస్థ స్తాపించి నప్పటినుంచి అనేక పర్యాయాలు సంస్థకు సేవలందించిన కండే వెంకటేశ్వర్లు, వారి కుటుంభ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. సంస్థలో వుండే పిల్లల చదువులకు సహకరిస్తున్న విదానం చాలగొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఏగూరి దాస్ ద్వార జరిపిన జస్వంత్ తండ్రి శనికళ వెంకటేశ్వర్లకు కృతగ్నతలు తెలియ జేశారు. కండే వెంకటేశ్వర్లు బాల్య మిత్రుడు ఏగూరి దాస్ మాట్లాడుతు ఒంగోలు నివాసి మిత్రుడు జస్వంత్ మరణించి నాలుగు సంవత్సరాలు అయినప్పటికి ఆయన జ్ఞాపకాలు మరువలేనివన్నారు. మిత్రుడ్ని కోల్పో వడం చాలా బాదాకరమని వారి కుటుంబానికి బగవంతుడు అండగ వుండాలని కోరారు. వారి వర్దంతి హోమ్ పిల్లల మద్య జరుపుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. పిల్లలు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమం జరగడానికి ముఖ్య కారకులైన శనికల వెంకటేశ్వర్లుకు ధన్యవా దాలు తెలి పాడు. ఈకార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ డేనియెల్ బాబ్జి, శైలజ, ఎ శ్రీహరి, పవన్, మురళి ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ విఎస్ అత్యుతానందన్ మృతికి సంతాపం తెలిపిన కార్మికులు



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ కార్యాలయంవద్ద ఏర్పాటుచేసిన మున్సిపల్ కార్మికుల సమ్మె శిభిరంనందు మంగళ వారం కామ్రేడ్ విఎస్ అత్యుతానందన్ మృతికి కార్మికులు సంతాపాన్ని తెలిపి నివాళులర్పిం చారు. ఈసందర్బంగ సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కామ్రేడ్ అత్యుతానందన్ 17దేళ్ళ చిన్నతనంలోనే ఉద్యమాలకు ఆకర్శితుడై మరణించేంతవరకు ఉద్యమ జీవితానికే అంకితమయ్యారని అన్నారు. ఆయన నగర సిపిఐఎం పార్టి రాష్ట్ర కార్యదర్శిగ పోలిట్‌బ్యూరో సభ్యులుగ వుండి పార్టి అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కిరానికి ఎంతో కృషిచేశారని అన్నారు. కేరళ రాష్ట్రంలో 7సార్లు అసంబ్లీకి ఎన్నికై ముఖ్యమంత్రిగ కూడ పనిచేశారని తెలిపాడు. కేరళ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషిచేశారన్నారు. ఆయన మృది పార్టి ఉద్యమానికి ప్రజలకు తీరని లోటని ఆయన ఆశయ సాధనకు ప్రతి వక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన కటుంభ సభ్యులకు ప్రఘాడ సానుబూతి తెలిపా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టి నాయకులు బి కృష్ణయ్య, జి మధుసూదన్‌రావు, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, ఎం పోలయ్య, షేక్ షాన్వాష్, యూనియన్ నాయకులు తురక సీనయ్య, ఎన్ క్రాంతి కుమార్ ,జె బాబు, శివకోటయ్య, మహిళ నాయకులు పరసు చిన్నమ్మ, అప్పాటి జ్యోతి, శైలమ్మ, అలేఖ్య, కార్మికులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి మోసం గ్యారంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**వరికుంటపాడు, జులై22, ప్రభాతవార్త:** రాష్ట్ర అధినాయకత్వం పిలుపు మేరకు బాబు ష్యూరిటి మోసం గ్యారంటి కార్యక్రమాన్ని నేడు వరికుంటపాడు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు మండల వైకాపా కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు తెలిపాడు. ఈకార్యక్రమానికి వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిదిగ పాల్గొంటారని కావున మండలంలోని వైకాపా నాయకులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పార్టి అన్ని విభాగాల అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు కోరారు.

## కావలి రైల్వే ఎస్ఐగ కె వెంకట్‌రావు బాధ్యతలు స్వీకరణ



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** కావలి జిఆర్‌పి నూతన ఎస్ఐగ కె వెంకట్‌రావు మంగళవారం భాద్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎల్ రమాదేవి బదిలీపై గుంటూర్‌రేంజ్‌కు వెళ్ళారు.

## నేత్రాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** మానవుని శరీరంలో నేత్రాలకు అత్యధిక ప్రాదాన్యత ఉందని, దీని పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని ఆప్తాలమిక్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సమావేశ మందిరంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి కళ్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత కంటి వైద్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వం ద్వారా త్వరలో కంటి అద్దాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎస్‌డబ్లుఎఫ్ 15వ మహాసభ



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** కావలి ఆర్‌టిసి డిపో ఎపిఎస్ఆర్‌టిసి స్టాఫ్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎస్.డబ్లు.ఎఫ్ 15వ మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్‌టిసి డిపో ప్రాంగణంలో ఎస్‌డబ్లుఎఫ్ పతాకాన్ని డిపో అధ్యక్షుడు డిఆర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన అధ్యక్షతన రెడ్‌క్రాస్ భవన్‌లో మహాసభ ప్రారంభించారు. కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు డిపో కమిటి ఆద్వర్యంలో చేపట్టిన పోరాటాలు, కార్యక్రమాలతో కూడిన నివేదికను ప్రవేశపెట్టారు. సభ్యును ఈనివేదికను ఏకగ్రీవంగ ఆమోదించారు. ఎస్‌డబ్లుఎఫ్ రాష్ట్ర నాయకులు కట్టా సుబ్రమణ్యం రీజినల్ నాయకులు నాగేంద్రప్రసాద్‌లు ముఖ్య అతిదులుగ, జి మల్లకార్జునరావు విశిష్ట అతిదిగ పాల్గొని రాజకీయ రిపోర్టును అందజేశారు. అనంతరం నూతన బాడీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగజి వెంకయ్య, అధ్యక్షుడిగ వివి రెడ్డి, ప్రధానకార్యదర్శిగ సిహెచ్ వెంకటేశ్వర్లు, కోశాదికారిగ యు మధును 15మంది నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు. అంతులో ఉపాధ్యక్షుడిగ పిసి మాతయ్య, పి రోశయ్య, ఎసివి కుమార్, ఎన్ మాల్యాద్రి, సహాయ కార్యదర్శులుగ షేక్ కాలేషా, జె మల్లికార్జున, పి హాజరత్, ఎస్‌కె ఎవలి, ఎస్‌కె జి అల్లాభాష, కమిటి సభ్యులుగ ఎన్ లక్ష్మి, సిహెచ్ ప్రమీలలు ఎన్నికైనారు. గ్యారేజ్ కన్వీనింగ్ కమిటి సభ్యులుగ ఎ వెంకటేశ్వర్లు, ఎస్‌కె మీరామొహిద్దీన్, ఎస్‌కె గౌస్‌బాషాలు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో డిపో కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పొదపు గ్రూపుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పొదుపు గ్రూపుల్లో మరింత అవగాహన పెంచేలా సీసీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సపంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం సీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పొదుపు గ్రూపు లోకోస్ యాప్‌లో నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా తీసుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి పొదుపు గ్రూపు సభ్యురాలు తప్పనిసరిగా అక్షరాస్యులుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా సీసీల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో సీసీలు రాజశేఖర్, రాము, శోభ, సునీల్, తదితరులు ఉన్నారు.

## 7వ చిన్న తరహా నీటి వనరుల గణన కార్యక్రమంపై అవగాహన



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులకు 7వ చిన్న తరహా నీటి వనరుల గణన కార్యక్రమంపై అవగాహన కల్పించే కార్యక్రమం తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏఎస్‌వో రామ్మోహన్‌రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారి వారి పరిధిలో బావులు, బోర్లు, చెరువులు ఎన్ని ఉన్నాయి అనే విషయాలను పూర్తిగా ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు పొలంలో ఎన్ని బావులు ఉన్నాయి.. ఎన్ని బోర్లు ఉన్నాయి అనే వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో వీఆర్‌వోలు ప్రత్యేక చొరవ తీసుకుని సకాలంలో ఈ గణన పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని మండలాల గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## చింతలపూడి పెంచలయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** పాటూరు , గుమ్మలదిబ్బ చేనేత క్లస్టర్ అభివృద్ధి కింద తొలి విడతలో 86 మంది వాటాదారులైన సభ్యులు చెల్లించాల్సిన 10 శాతం మొత్తాన్ని 1 లక్షా 26 వేల రూపాయలను చెల్లించేందుకు ముందుకు వచ్చిన చేనేత సంఘం నాయకులు చింతలపూడి పెంచలయ్యను చేనేతలు ఆదర్శంగా తీసుకోవాలని చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. వాస్తవంగా లబ్దిదారులు చెల్లించాల్సిన పది శాతం ధనాన్ని తానే చెల్లించేందుకు పెంచలయ్య ముందుకు వచ్చారని ఇందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ప్రసాద్‌రావు డెవలప్‌మెంట్ అధికారి కె. బాల సుబ్రహ్మణ్యం చేనేత సంఘం నాయకులు , గుత్తికొండ వెంకయ్య, దోనిపర్తి పురుషోత్తం, జి. వెంకటేశ్వర్లు, సురేష్, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ పాటూరు గుమ్మలదిబ్బ చేనేత క్లస్టర్ పరిధిలోని లబ్దిదారులు పాల్గొన్నారు.

## పోరాట యోధులు పుట్టిన పురిటి గడ్డ కోవూరు



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** పోరాట యోధులు పుట్టిన పురిటి గడ్డ కోవూరు గడ్డ అని వ్యవసాయ కార్మిక సంఘం పురుడు పోసుకున్నది నెల్లూరు జిల్లాలో అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య తెలిపారు. కోవూరులోని కేవీఎస్ కళ్యాణ మండపంలో కోవూరు సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ 17వ మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పురుడు పోసుకున్న నెల్లూరు జిల్లాలో అటువంటి యోధులను స్మరించుకుంటేనే వారు నడిచిన బాటలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు ఉద్భవించాయన్నారు. పేద ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహనీయులకు యోధులకు నివాళులర్పిస్తూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు భూ పోరాటాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా ఆగస్టు 3,4,5 తేదీల్లో సీపీఐ జిల్లా సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సీఎస్ సిరాజ్, డి. కామేశ్వరరావు, రమణయ్య, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి షేక్. మున్నా తదితరులు ఉన్నారు. అంతకుముందు స్థానిక బజార్ సెంటర్ నుంచి సభా స్థలి వరకు డప్పు కళాకారులతో ఎర్రజెండా చేతపట్టి భారీస్థాయిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎరువుల యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి



**కోవూరు జూలై 22 ప్రభాతవార్త :** ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు, చెర్లోపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను ఎకరాకు రెండు బస్తాలు మాత్రమే వేయాలన్నారు. అధిక మోతాదులో యూరియా వాడడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడడమే కాకుండా చీడపీడలు ఎక్కువై తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నరమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ -పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ పంట అమ్ముకోవచ్చని అదేవిధంగా పంట బీమా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లకు అర్హత వస్తుందన్నారు. ప్రస్తుతం భూములను కౌలుకు తీసుకుని సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత గ్రామ వీఆర్‌వో దగ్గర నుంచి సీసీఆర్‌సీ కార్డులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి, మెహర్నిసా, రైతులు ఉన్నారు.

## బుచ్చి నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు





**బుచ్చి జులై 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఏజిఎం రవివర్మ, కోఆర్డినేటర్ రాఘవరెడ్డి ఆద్వర్యంలో ప్రిన్సిఫల్ ఇస్మాయిల్ పాఠశాల ఆవరణంలో క్యాబినేట్ ఎన్నికలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు క్యాబినేట్ పదవులను ఇచ్చి ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికలకు సంబందించి బ్యాలేట్ బాక్స్‌లను పాఠశాల ఆవరణంలో వుంచి ఎన్నికల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ప్రిన్సిఫల్ ఇస్మాయిల్ మాట్లాడుతు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులనీ, విద్యార్థులలో ప్రాథమిక స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, వారికి ఎన్నికల పట్ల అవగాహన కల్పిస్తు ప్రతి సంవత్సరం పాఠశాలలో ఈ క్యాబినేట్ ఎన్నికలను నిర్వహిస్తున్నామని అన్నారు ఇందులో ఫస్ట్ క్లాస్ నుండి పదోవతరగతి విద్యార్థులందరు కుతోహలంతో ఆసక్తికరంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి బుచ్చి పట్టణ ఎస్ఐ సిహెచ్ సంతోష్‌కుమార్‌రెడ్డి చేతులు మీదుగా గెలుపొందిన హెడ్‌బాయ్, హెడ్ గర్ల, స్పోర్ట్స్ లీడర్, క్లాస్ లీడర్‌కు, బ్యాడ్జిలను అందిస్తు గెలుపొందిన విద్యార్థుల చే ప్రమాణ స్వీకారాన్ని చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ ఇస్మాయిల్, ఎఐ కృష్ణ మోహన్, ఏడి రాజశేఖర్, విపిఎస్ సుజాత, సుహాసిని, పాఠశాల ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్ఎస్‌టి ట్రైనర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పూర్వవైభవం దిశగా ఈపూరు ఆలయాలు

**- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కృషితో భారీగా నిధులు మంజూరు**



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త -వైద్యం** ముత్తుకూరు మండలం ఈపురులోని శ్రీవిరూపాక్ష స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణకు ఇప్పటికే మంత్రి నారాయణ రూ.25 లక్షల విరాళం ఇవ్వగా, ఇప్పుడు రూ.45.34 లక్షలు మంజూరు చేసిన దేవాదాయ శాఖ. ఈపురులోనే కొలువైయున్న శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం జీర్ణోద్ధరణకు భక్తులు మాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద రూ.56.67 లక్షలు సమకూర్చగా, కామన్ గుడ్ ఫండ్ కింద రూ.1.13 కోట్లు మంజూరు చేసిన దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో పాటు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు ధన్యవాదాలు తెలియజేసిన సోమిరెడ్డి

## కమ్మవారిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సైదాపురం, జులై 22, ప్రభాతవార్త** సైదాపురం పంచాయతీ పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వేసిన నిమ్మ పంటలను ఆమె పరిశీలించారు. నిమ్మలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ఆమె రైతులకు వివరించారు. ముఖ్యంగా ఈపంట నమోదు, అన్నదాత సుఖీభవ పథకంపై రైతులకు కొన్ని సూచనలు అందించారు.వ్యవసాయ సహాయకుడు మహేష్, వెంకటేశ్వర్లునాయుడు, రైతులు పాల్గొన్నారు.

## నేడు తురిమెర్లలో సుపరిపాలనలో తొలి అడుగు

**సైదాపురం, జులై 22, ప్రభాతవార్త** మండలంలోని తురిమెర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటారని ఆయన అన్నారు.

## మున్సిపల్ అధికారులను అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, రూరల్, జులై22, ప్రభాతవార్త:** స్వశ్చాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగ కావలి పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమాలలో ప్లాస్టిక్ భూత వేషధారణతో ప్రజలకు వినూత్నంగ అవగాహన కల్పించిన శానిటరి ఇన్స్పెక్టర్ ఎండి బషీర్‌కు ఇటీవల తిరు పతిలో నిర్వహించిన స్వశ్చాంధ్ర, స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగ అవార్డును అందుకోవడం జరిగింది.ఈసందర్భంగ మంగళవారం కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి మున్సిపల్‌కమిషనర్ శ్రావణ్ కుమార్,శానిటరి ఇన్స్పెక్టర్ ఎండి బషీర్ నుఅభినందించారు. మున్సిపల్ డిఇ సాయిరామ్,మున్సిపల్ అదికారులు పాల్గొన్నారు.

## మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఇంట్లో సందడి వాతావరణం



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 22, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా త్వరలోబాధ్యతలు చేపట్టనున్న మనుబోలు శ్రీధర్‌రెడ్డిని,పెద్ద చెరుకూరులోని ఆయన నివాసంలో పేదూరువ్యవసాయ సహకార పరపతి సం ఘం అధ్యక్షులు నారాయణ మర్యా దపూర్వకంగా కలిశారు. మనుబోలు శ్రీధర్‌రెడ్డిని నూతనంగాపదవి వరిం చిన సందర్భాన్ని పురష్కరించుకుని ఆయనను, తన మిత్రులతో కలిసి వచ్చి శాలువాలతో సత్కరించారు. శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## "హరిహరవీరమల్లు" చిత్రం విజయంతం కావాలంటూ ప్రత్యేక పూజలు




**నెల్లూరు,జులై22 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ తాజాగా నటించిన చిత్రం హరిహర వీరమల్లు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నగరంలోని స్థానిక బివినగర్‌లోని కృష్ణమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ కోర్ కమిటి సభ్యుడు నూనెమల్లికార్జున యాదవ్ స్వామికి 101 టెంకాయలు కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ మిక్కిలి ప్రజాదరణ పొందిందన్నారు. ప్రతి సన్నివేశం ఆద్యంతం ఆకట్టుకునేలా ఉందని, అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఇటు రాజకీయాల్లోనూ ,అటు సినామల్లోనూ తమ అధినేత సమన్యాయం చేస్తున్నారని ఈ చిత్రం అఖండ విజయం సాధించి చరిత్ర తిరగరాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు సుందర రామిరెడ్డి, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, సుధామాదవ్, శ్రీకాంత్, సురేష్, శ్రావన్, సురేంద్ర, కర్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, వెంకటేశ్వరరావు, ప్రశాంత్, నందిని, లక్ష్మీ, బెబీ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రుణాలు అందిచడంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు జులై 22, ప్రభాతవార్త :** బ్యాంకర్లు తప్పనిసరిగా లబ్దిదారులకు రుణాలు అందించడంలో నింక్ష్యం చూపకుండా సకాలంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ మణిశేఖర్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జేఎల్ఎం బీసీ సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు డిజిటల్ సేవలపై మరింత అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాంక్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలపై కూడా అవగాహన కల్పించి అందులో వారు సభ్యులుగా చేరేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి బ్యాంక్ వారికి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై రుణాలు అందించడంలో అలసత్వం లేకుండా సకాలంలో లబ్దిదారులకు అందించాలన్నారు. దీనికి సంబంధించిన సబ్సిడీ కూడా లబ్దిదారుల ఖాతాలో ఆలస్యం లేకుండా జమ అవుతుందన్నారు. ఇప్పటికవరకు జిల్లాలో 44 వేల మందికి రుణాలు అందించడం జరిగిందని, వీరందరినీ ఇన్సూరెన్స్‌లో కవర్ చేసేలా సంబంధిత బ్యాంకర్లు దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి పసల్‌బీమా యోజన పథకంపై కూడా రైతులకు అవగాహన కల్పించి సంబంధిత వ్యవసాయాధికారులు పంటల బీమా చేయించేలా చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా 80 శాతం సబ్సిడీతో డ్రోన్లు అందిస్తున్నారని, దీనిపై కూడా సంబంధిత వ్యవసాయ శాఖ రైతు గ్రూపులకు ఇవి అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని సకాలంలో లబ్దిదారులకు రుణాలు అందించాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా కోవూరు మండలంలోని అన్ని బ్యాంకులు పూర్తిస్థాయిలో లబ్దిదారులకు రుణాలు అందించి లక్ష్యాలను పూర్తి చేశారన్నారు. యూనియన్ బ్యాంక్ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఎం. కాశయ్య మాట్లాడుతూ స్వర్ణ భారత్ ట్రస్టు సహకారంతో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్నామని, అటువంటి వారికి బ్యాంకర్లు రుణాలు అందించేలా చొరవ తీసుకోవానల్నారు. కన్వీనర్ , కెనరా బ్యాంక్ మేనేజర్ యు. శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## కృషితో ఈ క్లస్టర్ మంజూరు



**కోవూరు జులై 22, ప్రభాతవార్త :** : జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద పాటూరు, గుమ్మలదిబ్బ గ్రామంలో చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని చేనేతలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలోని కోదండరామ స్వామి కళ్యాణ మండప సమావేశ మందిరంలో క్లస్టర్ సభ్యుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్లస్టర్ పథకం ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేకమైన కృషితో ఈ క్లస్టర్ మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ క్లస్టర్ కింద మొత్తం 175 మందిని గుర్తించడం జరిగిందని, వీరికి వివిధ కాంపోనెంట్‌ల కింద మొత్తం 76 లక్షలు నిధులను మంజూరు చేయడం జరిగిందని, తొలి దశలో 86 మందికి 15 లక్షలతో సబ్సిడీ కింద చేనేతలకు ఉపయోగపడే మగ్గాలు, వాటికి సంబంధించిన పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకు గానూ ఎంపిక చేసిన లబ్దిదారులు 10 శాతం కింద వాటా ధనాన్ని బ్యాంకులకు జమ చేయాల్సి ఉంటుందన్నారు. నోడల్ ఆఫీసర్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ ఇటువంటి వినూత్న పథకాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి చేనేత కార్మికునికి నాణ్యమైన వస్తువులనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చేనేత కార్మికుల్లో అర్హత కలిగిన వారికి ముజార్ పథకం కింద రుణాలు అందించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. డెవలప్‌మెంట్ అధికారి కె. బాల సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా ఈ పథకానికి సంబంధించిన వివిధ విషయాలను లబ్దిదారులు వివరించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, దోనిపర్తి పురుషోత్తం, జి. వెంకటేశ్వర్లు, సురేష్, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పాటూరు గుమ్మలదిబ్బ చేనేత క్లస్టర్ పరిధిలోని లబ్దిదారులు పాల్గొన్నారు.

## తాగు నీటికోసం సోమశిల నీరు తీసుకువస్తా : కాకర్ల



**కలిగిరి, జులై 22, ప్రభాతవార్త :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటికోసం సోమశిల జలాలు తీసుకువచ్చి ప్రజల దాహార్తి తీరుస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే మంగళవారం కలిగిరి మండలం నాగసముద్రం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. మీఇంటిలో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా. తల్లికి వందనం వచ్చిందా. చదువుకొనే పిల్లలు ఉన్నారా. వారు ఏమి చదువుతున్నారు, ఎలా చదువుతున్నారంటూ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకిస్తూ ముందుకు పోయారు.దీనితో కొందరు మహిళలు ముందుకు వచ్చి తెలుగుదేశం పాలన బాగుందని అయితే కొందరికి తల్లికి వందనం డబ్బులు పడలేదన్నారు. మరి కొందరు తమకు కాలనీలు కావాలని, ఇంటర్నల్ రోడ్లు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నాగిరెడ్డిపాలెంలో కొందరు రైతులు ముందుకు వచ్చి తమ గ్రామాల నుండే ఉత్తం కాల్వనీరు పారుతున్నా తమ పొలాలకు నీరు రాక పోవడంతో బీడు భూములుగా మిగిలిపోతున్నా యన్నారు. మీరైనాచర్యలు తీసుకొని తమ పొలాలకు నీరు పారేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాగస ముద్రం పంచాయితీలో మూడు చెరువులు ఉన్నా నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. కాలువలోతులో పోతున్నందున సోమశిల నీరు రావడం లేదన్నారు. ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా పంపింగ్ చేయిస్తే చెరువులకు నీరు వస్తుందన్నారు. మరికొందరు మహిళలు తమకు తాగునీటికి కూడా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో త్వరలో సోమశిల నీటి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఇంటికీ అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పించన్ రాక ఓ మహిళ క్యాన్సర్ వ్యాదితో మంచంలో బాదపడుతుండగా స్వ యంగా ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆమే ఆరోగ్యం పరిస్తితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఆర్దిక సహాయాన్ని అక్కడిక్కడే అందజేసి తమగొప్ప మనస్సు ను చాటుకున్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, చీమల తాతయ్య, ఎర్రగుంట్ల రమణారెడ్డి , అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు స్టేట్ బ్యాంకు ఖాతాదారుల నగదు మాయం

**..ఆందోళనలో పలువరు ఖాతాదారులు**



**రాపూరు,జులై22ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని పలువరు స్టేట్ బ్యాంకు ఖాతాదారుల అకౌంట్‌లలో నుండి వారి ప్రమేయం లేకుండా నగదు డ్రా కావడంతో వారు లబో,దిబో మంటున్నారు. వారి ఫోన్ పే అకౌంట్ నుండి ఒక్కోక్కరికి రూ. 5 వేల నుండి 20 వేల వరకు, ఒక ఖాతాదారుని అకౌంట్ నుండి ఏకంగా రూ. 1 లక్షా 17 వేలు పై చిలుకు నగదు మాయం అయ్యింది. ఈ మొత్తం సుమారు రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు వుంది. దీంతో ఖాతాదారులు వెంటనే బ్యాంకుకు పరుగులు తీసి తమ ఖాతాలలో నగదు మాయంపై బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించారు ఐతే ఈ మొత్తం బ్లాక్ అయ్యి వుందని విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేనేజర్ చెప్పినట్లు భాదితులు తెలిపారు. దీంతో వారంతా మంగళవారం సాయంత్రం రాపూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐ వెంకటరాజేష్ వద్ద వారి గోడు వినిపించారు. ఐతే ఇది సైబర్ నేరాలకు సంబందించిన పరిధిలోకి వస్తుందని, సైబర్ స్టేషన్‌కు వీరి సమస్యను తెలపడం జరుగుతుందని ఆయన తెలిపారు. మోబైల్‌లో తెలిసి తెలియక వచ్చిన మెసెజ్‌లు నోక్కడం ద్వారా నగదు మాయం అవుతుందని ఎవ్వరూ కూడా మోబైల్‌లో ఆపరిచితుల కాల్‌కు స్పందించడం, అనవసరమైన మెసేజ్‌లు టచ్‌చేయడం వంటివి చేయరాదని ఆయన సూచించారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శి గా యాకసిరి ఫణిరాజు



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త -వైద్యం** బీజేపీ జిల్లా కార్యవర్గాన్ని పూర్తి స్థాయిలో జిల్లా అధ్యక్షుడు వంశీదర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాకసిరి ఫణిరాజు నియమితులు అయ్యారు. యాకసిరి దశాబ్దాల కాలంగా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ వివిధ భాధ్యతలు నిర్వహిం చారు. ఏబీవీపీ నగర అధ్యక్షులుగా, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గా ,వీతీది మోర్చా జిల్లా అధ్యక్షుడిగా, జిల్లాపార్టీ జిల్లా కార్యదర్శి అనే ఉన్నత బాధ్యతలులో పనిచేసి నేడు భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గా కీలకమైన బాధ్యతలో యాకసిరి ఫణిరాజు నియమితులవడం పట్ల అయన అభిమానులు పలువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనను వ్యక్తితంగా కలసి పుష్పగుచ్చాలు అందచేసి శాలువాలతో త్కరించారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులుగా కాసా శ్రీనివాసులు

## ఘనంగా సన్మానించిన చేనేత కార్మికులు,అభిమానులు



**బుచ్చి జులై 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన కాసా శ్రీనివాసులుని జిల్లా బిజెపి ఉపాధ్యాక్షులుగా నియమిస్తు రాష్ట్ర కమీటి ఆదేశాలు జారి చేసింది. బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎన్నికైన కాసా శ్రీనివాసులను చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూదారపు బాలాజి ఆద్వర్యంలో శ్రీనివాసులు స్వగృహం నందు ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బూదరపు బాలాజి మాట్లాడుతు చిన్నతనం నుండి నమ్ముకున్న సిద్దాంతం కోసం,ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తు నిరంతరం ప్రజల కు,కార్యకర్తలకు అందుబాటులో ఉన్న నాయకుడు కాసా శ్రీనివాసులు అని వారు అభినందించారు. అనంతరం జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎంపిక కాబడిన కాసా శ్రీనివాసులు మాట్లాడుతు నేను రాష్ట్రీయ స్వయం సేవాక్ సంఘ్‌లో పనిచేసే నని, విద్యార్థి దశలో ఎబివిపిలో ఎన్నో పోరాటాలు చేసి, భారతీయ జనతాపార్టీలో వార్డు మెంబర్‌గా,వార్డు కమీటి ప్రధాన కార్యదర్శిగా,వార్డు కమీటి అద్యక్షులుగా నగర ప్రధాన కార్యదర్శిగా నగర అద్యక్షులుగా,మండల ప్రధాన కార్యదర్శిగా,జిల్లా కార్యదర్శిగా రెండు సార్లు పనిచేసేనని తెలిపారు. ప్రస్తుతం నన్ను జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎంపిక చేసినందుకు ఆర్ఎస్ఎస్ పెద్దలకు జిల్లా అద్యక్షులు సిపారెడ్డి వంశీదర్ రెడ్డికి,రాష్ట్ర నాయకులకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజా సేవ చేస్తు పార్టీ ఇచ్చిన బాద్యతను సమర్దవంతంగా నిర్వర్తిస్తు,పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తు క్రమశిక్షణగల కార్యకర్తలగా పనిచేశానని అన్నారు. రాబోయే రోజులలో పార్టీని క్షేత్రస్థాయి నుండి బూత్ కమీటిలు బలోపేతం చేస్తు రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం ఉదృతం చేస్తు బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ ఎన్నికలలో ఎన్‌టిఏ కూటమితో కలిపి బిజెపి పార్టీ సత్తా చూపే విధంగా పనిచేస్తానని అన్నారు,.ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, చేనేత ఐక్యవేదిక సభ్యులు సోమ గోపాలు,చంద్ర, చిలకా వెంకటేశ్వర్లు, బైనా మాదవయ్య, ఇష్టంశెట్టి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి



**ఆత్మకూరు, జులై22,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో మంగళవారం రీకాలింగ్ చంద్రబాబు మా నిఫెస్టో కార్యక్రమ పోస్టర్‌ను వైఎస్ ఆర్‌సిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేం దుకు వందల సంఖ్యలో హామీలిచ్చారని , బాబు షూరిటి - భవిష్యత్ గ్యారంటీ అని ప్రజలకు తెలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ చేశారన్నారు. గతంలో లాగానే ప్రస్తుతం కూడా వాటిని అమలు చేయకఉండా ఎప్పటి లాగా ప్రజలను మోసం చేసు_న్నారన్నారు. తల్లికి వందనం పథకం నగదు అరాకొరగా బ్యాంకుల్లో వేసి పూర్తిచేశామని ప్రచారం చేసుకుం టున్నారన్నారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలిచేందుకు తెచ్చిన రైతు భరోసా పథకాన్ని ప్రతి సంవత్సరం అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై ఇంకా మీనమేషాలు లెక్కి స్తోందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉన్న ఎన్నో పథకాలు ప్రస్తుతం అమలు కావడం లేదని ప్రజలకు ఈ విషయాలను ప్రతి నాయకుడు , కార్యకర్త రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వివరించి క్యూ ఆర్ కోడ్‌లో స్కాన్ చేయించి వారి అభిప్రాయాలను నమోదు చేయించాలని సూచించారు.

**జిల్లా నుంచే తిరుగుబాటు ప్రారంభమవుతుంది** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరుజిల్లా లో వైసిపి నాయకులపై కక్షపూరిత రాజకీయాలను అధికంగా లమలు చేస్తున్నారని అలాంటి వాటిపై ప్రజలతో కలిసి మన జిల్లా నుండే తిరుగుబాటు ప్రారంభమవుతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి , రాజంపేట ఎంపి , పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మిధున్‌రెడ్డి ల అరెస్ట్ కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నడిపిందని, ప్రతి పైసా ఖజానాకు జమ చేసిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అవినీతికి , స్కాం ఎకనకడా జరిగేందుకు అవకాశం లేదన్నారు. కూటమి ప్రభుత్వంపచ్చ మీడియాను ఉపయోగించి ముందుగానే ఒక పథకం ప్రకారం నాయకులను టార్గెట్ చేసి వారిని అరెస్టలు చేయిస్తున్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అవలంభిస్తూ కక్ష సాధింపులో భాగంగా లేని లిక్కర్ స్కాంను సృష్టించి అక్రమంగా మిధున్‌రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం తప్పక నేర్పిస్తారన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేసే విధంగా ప్రజలతో కలసి పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మున్సిపల్ విభాగ కన్వీనర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, పట్టణ ఉపాధ్యక్షుడు ఆండ్రా సుబ్బారెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి,వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు , వెంగళరెడ్డి, కల్పనారఎడ్డి, రహీం, కలాం, చిల్లూరు వెంకటేశ్వర్లు, ఎం.జనార్దన్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, ఎం.శ్రీనివాసులు, జమ్రు, ఖాజారసూల్ అశోక్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, బాలచెన్నయ్య, కొండా చినవెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, సుబ్బయ్య, చైతన్య, సురేంద్ర, తోడేటి మణి, కొండయ్య, గోవర్ధన్, రఫి తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో బాబు మోసం



**వింజమూరు, జులై 22, ప్రభాతవార్త** అబ్దదపు హామీలతో ఎన్నికల్లో చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియో జకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు అన్నారు. అలాంటి నాయకుడిని గద్దె దింపాలని ఉద్దేశంతో రాష్ట్రంలో అధికారమే పరమావధిగా భావించి కూటమి ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చన పథకాల కంటే ఎక్కువ ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే భయమేస్తుందని బహిరంగ సభలోనే బాబు ప్రసంగించడం చూస్తే ప్రతి హామీకి తూట్లు పొడిచాడు అన్నది అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమం అభివృద్ధిని మరిచి రెడ్‌బుక్ రాజ్యాంగంలో అమలు చేస్తుందన్నారు. ఎవరైనా కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయాభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. ఏ ఒక్కరు భయపడాల్సిన పని లేదని ప్రతి వైఎస్సార్‌సీపీ నాయకుడు కార్యకర్త అభిమానులు అదైర్య పడకుండా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చంద్రబాబు మోసాన్ని ఎండగట్టాలన్నారు. ప్రజా చైతన్యంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు సుపరిపాలన తొలి అడుగు అంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అంతా బూటకమన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత ఆదేశించిన విధంగా ప్రతి ఒక్కరూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ గురించి ప్రతి గడపకు వెళ్లి వివరించాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. అనంతరం జడ్పిటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని కేక్‌ని కట్ చేసి పంచిపెట్టారు. బాలకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి నాయకులు మలిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, గణపవరం రమేష్‌రెడ్డి, మద్దూరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి, రోడ్డ కొండయ్య, దేగ వంశీ, ఆనంగి శ్రీనివాసులు, బయ్యపురెడ్డి విజయ్‌కృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, మద్దిరెడ్డి వీరారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అలీ అహ్మద్, మండల తిరుపతినాయుడు, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, చిమిలి రవీందర్‌రెడ్డి, బొల్లినేని వెంకట సత్యనారాయణ, చిమిలి రాజేంద్ర, వివిధ పంచాయతీల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోవూరు షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించిన మంత్రి భరత్



**కోవూరు జులై 22 ప్రభాతవార్త** : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికోవూరు మండలం పోతిరెడ్డి పాలెంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నెల్లూరు చేరుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలసి కోవూరు షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మంత్రికి వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలను చెల్లించేందుకు నిర్ణయించిందని ఆమె వివరించారు. ఈ మేరకు ఫ్యాక్టరీ స్థలాన్ని ఏపీఐఐసీకి అప్పగించి ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనలకు కృషి చేయాలని ఆమె మంత్రికి విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తులపై మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పకుండా స్థానికంగా పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.